క్లుప్తంగా

భట్టుపల్లిలో కపిల గోశాల ప్రారంభం



మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ పుట్ట మధు

మంథని: మండలంలోని భట్టుపల్లిలో ఏర్పాటు చేసిన కపిల గోశాలను బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీచైర్మన్ పుట్ట మధు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కపిల గోశాల ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ మనం ఆరాధించే గోమాతల సంరక్షణ ఉంటుందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, గోశాల నిర్వాహకుడు కోరబోయిన రమేశ్, ఆర్ఎస్ఎస్ గోరక్షణ సమితి నాలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి ఆకుతోట రామారావు, పంచగవ్య వైద్యురాలు విజయమ్మ, ప్రముఖ మూలిక వైద్యుడు నాగభూషణం, ఆయుర్వేద ఎండీ అమర్‌నాథ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మంథని పట్టణానికి చెందిన మెకానిక్ పాషా, షేక్ జావేద్‌ల ఆధ్వర్యంలో 50మంది ముస్లిం, మైనార్టీలు బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం మంథనిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పరిహారం చెక్కు అంజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాలలో ఇటీవల కురిసిన వానలకు వాగుప్రవాహంలో కాడెద్దు కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటనలో బాధిత రైతు మామిడి కొమురయ్యకు శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రూ.50వేల విలువ చేసే పరిహారం చెక్కు అందించారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు, సర్పంచ్ లంక రాజేశ్వరికి రైతు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ జిన్న రాంచంద్రారెడ్డి, రైతు సమితి కోఆర్డినేటర్ దేవయ్య పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఓటరు నమోదు, ఈవీఎంద్వారా ఓటు వేసే విధానంపై తహసీల్దార్ జాహెద్ పాషా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఓటరు నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, ఆర్ఐ వైశాలి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 29న హైదరాబాద్‌లో తలపెట్టనున్న సదస్సును విజయవంతం చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు నరేశ్ కోరారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నాయకులు లింగమూర్తి, సదానందం, బాలకృష్ణ, రాంకీ, మల్లేశం, శ్రీనివాస్, తిరుపతి ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

ఓదెల: కేంద్రం, రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు శిలారపు పర్వతాలుయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం పరిసర ప్రాంతంలో శనివారం జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బూత్‌స్థాయిలో బీజేపీని బలోపేతం చేయడానికి పనిచేయాలన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తీర్తాల కుమార్ పాల్గొన్నారు.

మండల కార్యవర్గం ఎన్నిక

బీజేపీ మండల ఉపాధ్యక్షులుగా ఎంబాడి మల్లేశ్, మచ్చే కొము ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమార్, మండల కార్యదర్శి జీడుల రాజయ్య, మండల దళితమోర్చా అధ్యక్షుడు సకినాల కృష్ణ ఎన్నికైనట్లు పార్టీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ శనివారం ప్రకటించారు.

దళితబంధు లబ్ధిదారుల ఎంపిక

ముత్తారం: మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో దళితబంధుకు 112 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్ తెలిపారు.

ఊరూరా కోటి వృక్షార్చన



పెద్దపల్లిరూరల్: రాఘవాపూర్‌లో..



సుల్తానాబాద్: మొక్క నాటుతున్న చైర్‌పర్సన్



ధర్మారం: మొక్క నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని అన్నిగ్రామాల్లో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రాఘవాపూర్‌లో శనివారం జెడ్పీటీసీ రామ్మూర్తి, ఎంపీటీసీ తోట శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఎంపీడీఓ రాజు, ఎంపీఓ సుదర్శన్, ఈజీఎస్ ఏపీఓ రమేశ్, టీఏ వెంకటేశ్ ఉన్నారు.

హరిత పట్టణంగా మార్చుదాం

సుల్తానాబాద్: హరిత పట్టణంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కండేయకాలనీలో గల సబ్‌స్టేషన్‌లో హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ ఒకేరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ మొక్కలు నాటాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్, కౌన్సిలర్లు చింతల సునీత, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్, ట్రాన్స్‌కో ఏఈ శంకర్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ పాల్గొన్నారు.

ధర్మారం: నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని బీరప్ప ఆలయం వద్ద, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటీసీ పుస్కూరి పద్మజ పాల్గొన్నారు. సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్‌చైర్మన్ చొప్పరి చంద్రయ్య, ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, ఎంపీడీవో జయశీల, అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి స్వాతి, ఉపసర్పంచ్ ఆవుల లత పాల్గొన్నారు.

వడ్కాపూర్, తేలుకుంట గ్రామాల్లో..

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్, తేలుకుంట గ్రామాల్లో జెడ్పీపీటీసీ బొద్దుల లక్ష్మణ్ మొక్కలు నాటారు. ఎంపీవో కిరణ్, సర్పంచ్‌లు మాంకాలి తిరుపతి, భారతి, రాధ, రాజయ్య, పద్మశ్యాం, ఎల్లయ్య, కార్యదర్శులు లచ్చయ్య, సంతోష్, అంజలీధర్, ఫీల్డ్ అసిస్టెంట్లు నర్సయ్య, తిరుపతి ఉన్నారు.

పాలకుర్తి: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో కోటి వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. పాలకుర్తి ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య మొక్కలు నాటారు. ఎంపీడీవో లలిత, ఎంపీవో షబ్బీర్‌పాషా, సర్పంచ్ ముక్కెర రాజకుమార్, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని సీతంపేటలో శనివారం ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్ మొక్కలు నాటారు. ఎంపీడీవో శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి వేణుమాధవ్, సర్పంచ్ పులిపాక నాగేష్, ఉపసర్పంచి జక్కుల ఓదెలు పాల్గొన్నారు.

రామగిరి: కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క, జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి మొక్కలు నాటారు. మండలంలో 12,750 మొక్కలను సర్పంచ్‌లు, కార్యదర్శులు నాటారు. సర్పంచ్ అల్లం పద్మ, ఎంపీడీవో ఇనుముల రమేశ్, ఎంపీటీసీ చిందం మహేశ్, సూపరింటెండెంట్ సురేశ్, ఏపీవో రవీందర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాధురి పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సీఐ అఫ్జలొద్దీన్

యైటింక్లయిన్‌కాలనీ: సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని టూటౌన్ రెండో సీఐ అఫ్జలొద్దీన్ అన్నారు. టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం యైటింక్లయిన్‌కాలనీలోని కేజీబీవీ పాలకుర్తి పాఠశాల విద్యార్థులకు సీఐ సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీ, షీటీం, ట్రాఫిక్ రూల్స్, మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ఉమెన్ సేఫ్టీ షీటీమ్స్, హ్యాక్‌ఐ యాప్, అభయ యాప్ ఉపయోగం గురించి వివరించారు. సైబర్ నేరాలపై 1930కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్సైలు చంద్రశేఖర్, మధుసూదన్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కమాన్‌పూర్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, ఉమెన్ సేఫ్టీపై ఎస్సై బేతి రాములు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల రక్షణకు షీటీంలు

ఓదెల: మహిళల రక్షణ కోసం షీటీంలు పనిచేస్తున్నాయని పొత్కపల్లి ఎస్సై నూతి శ్రీధర్ అన్నారు. ఓదెలలోని మోడల్ పాఠశాల విద్యార్థులకు శనివారం సైబర్ నేరాల నియంత్రణ, ఉమెన్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జావీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నతస్థానం చేరుకోవాలి

మంథని: విద్యార్థులు ఒక లక్ష్యం కోసం చదువుతూ ఉన్నతమైన స్థానం చేరుకోవాలని మంథని సీఐ సతీశ్ సూచించారు. మంథనిలోని ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో శనివారం మహిళల భద్రత–పోలీసుల బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రహీమ్ పాషా, పెద్దపల్లి షీటీం ఇన్‌చార్జి రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు వివిధ అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసులకు రాఖీ కట్టారు.

తహసీల్దార్ కార్యాలయం సందర్శన



అధికారులతో చర్చిస్తున్న అదనపు కలెక్టర్

రామగుండం: రామగుండం తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వివిధ సెక్షన్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో అధికారిక విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని రికార్డు రూమ్‌ను పరిశీలించారు. మండల పరిధిలోని భూ వివరాలు, ఇతరత్రా ప్రభుత్వపరమైన భూసంబంధ విషయాల గురించి తహసీల్దార్ కె.కుమారస్వామిని అడిగి తెలుసుకున్నారు.

వంట సామగ్రి వితరణ



వంటసామగ్రి అందజేస్తున్న సొసైటీ సభ్యులు

కాల్వశ్రీరాంపూర్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నేతృత్వంలో శనివారం కాల్వశ్రీరాంపూర్ దళితవాడలో దుప్పట్లు, వంటసామగ్రి కిట్‌లు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ స్టేట్ అధ్యక్షురాలు గవర్నర్ తమిళిసై, కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాకాలంలో ఇల్లు కూలిన వారికి, నిరుపేదలకు, వృద్ధులకు, ఈ కిట్‌లు అందిస్తున్నామని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

నృసింహుడికి బంగారు గొలుసు బహూకరణ



బంగారు గొలుసు బహూకరిస్తున్న విష్ణువర్ధన్

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మినర్సింహస్వామికి లింగన్నపేట విష్ణువర్ధన్ బంగారు గొలుసును ఆలయ ఇన్‌చార్జి ఈవో సదయ్యకు అందించారు. గొలుసు విలువ సుమారు రూ.65వేలు ఉంటుందని ఈవో తెలిపారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు, దాత తల్లిదండ్రులు విజయ, శ్రీహరి, ఆలయ అర్చకులు ఆరుట్ల వెంకటాచారి తదితరులు ఉన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోండి

గోదావరిఖనిటౌన్: న్యాయవాదులు బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని మహారాష్ట్ర తుల్జాపూర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే రాణాసింహ జగదీష్ పటేల్ కోరారు. పట్టణంలోని గంగానగర్‌లో బీజేపీ నాయకుడు బల్మూరి అమరేందర్‌రావువనిత నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయవాదులు బీజేపీ బలోపేతానికి తోడ్పడాలన్నారు. నాయకులు, ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, ఇన్‌చార్జి రాంనాథ్, నాయకులు వడ్డేపల్లి రాంచందర్, మాతంగి రేణుక, సిగిరి సంజయ్‌కుమార్, శాంతన్ కుమార్, రాము, శంకర్, మురళీధర్‌యాదవ్, అనురాధ, ప్రసన్న పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి పరామర్శ

జూలపల్లి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గండు సంజీవ్ తల్లి వెంకటమ్మ పదిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణరావు, కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం సంజీవ్‌ను పరామర్శించారు.

✦టీబీజీకేఎస్‌లో చేరికలు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ-3 డీజిల్ బంక్ బోజర్, ఆపరేషన్ సెక్షన్ కార్మికులు శనివారం టీబీ జీకేఎస్‌లో చేరారు. వీరికి యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు రవీందర్, శర్మ, పోచం, రాజయ్య, శ్రీనివాసులు, నరేశ్, తిరుపతి, నరేందర్ పాల్గొన్నారు.

✦పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

ఓదెల: మండలంలోని పొత్కపల్లికి చెందిన రఫీ అనే వ్యక్తి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ ద్వారా కనిపెట్టి పొత్కపల్లి ఎస్సై శ్రీధర్ శనివారం అప్పగించారు. బాధితుడు ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.

✦చక్రపాణికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి దేవనపల్లి చక్రపాణిని శనివారం పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ సన్మానించారు. చక్రపాణి పద్మశాలి సేవా సంఘం కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైనందున సత్కరించారు. మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, పార్టీ కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, కార్పొరేటర్ ముస్తఫా యూత్ నాయకులు మార్క రాజు, అవినాష్, అనిల్ పాల్గొన్నారు.

✦ఓటుహక్కు విలువైంది

పెద్దపల్లిరూరల్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైందని ఆర్డీఓ మధుమోహన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాల శనివారం ఓటరు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ తమపేరును ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలన్నారు.

✦బీజేపీలో చేరికలు

మంథని: పట్టణంలోని పలువురు మహిళలు శనివారం బీజేపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో అస్సాం థౌర ఎమ్మెల్యే సుశాంత్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి శనివారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, పట్టణశాఖ అధ్యక్షుడు తిరుపతి ఉన్నారు.

✦రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

గోదావరిఖని: ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రసన్నకుమార్ ఆరోపించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను దోపిడీ చేస్తూ, పథకాలు అమలు చేస్తోందని విమర్శించారు. నాయకులు స్వామి, రామ్మూర్తి, సది, శ్రీనివాస్ పాల్గొన్నారు.

✦అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి

రామగిరి: మండలంలోని కల్వచర్లలో వెలిసిన అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని శనివారం ఎంపీవో కాటం భాస్కర్‌కు గ్రామస్తులు మంథని రవీందర్, యాట భూమేశ్ ఫిర్యాదు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని, అనుమతి లేని ప్లాట్స్ విక్రయాలతో ప్రజలు మోసపోయే అవకాశం ఉందని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

✦గ్రంథాలయ భవన నిర్మాణ స్థలం పరిశీలన

ధర్మారం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ స్థలాన్ని శనివారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ పరిశీలించారు. సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రామారావు, రాజేశ్వర్‌రెడ్డి, లైబ్రేరియన్ నాగభూషణ్, పాలకుర్తి సతీశ్ పాల్గొన్నారు.

✦రెండోవిడత గొర్రెల పంపిణీ

ముత్తారం: మండలంలోని పోతారంలో రెండోవిడతలో మంజూరైన గొర్రెలను శనివారం జెడ్పీటీసీ స్వర్ణలత లబ్ధిదారులు అశోక్, కుమారస్వామి, సంతోష్, ఓదెలు, చిన్నయ్య, రాజేశ్‌కు అందజేశారు.

'డబుల్'పై బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలి



గ్రామస్తులకు వివరిస్తున్న దాసరి ఉష

సుల్తానాబాద్‌రూరల్: నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల కోసం ప్రచారానికి వచ్చే బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. సుల్తానాబాద్ మండలం గట్టెపల్లిలో శనివారం మన ఊరు–మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు బీఎస్పీ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు జరిగే సంక్షేమ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, కోశాధికారి ఎండీ రియాజ్, మహిళా కన్వీనర్ శోభ, నాయకులు అరుణ, రాములు, నర్సయ్య, చంద్రశేఖర్ ఉన్నారు.

అధునాతన సాంకేతికతపై అవగాహన ఉండాలి



త్రీడీ ప్రింటింగ్ పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీధర్‌రెడ్డి

రామగిరి: ప్రపంచవ్యాప్తంగా త్రీడీ పరిజ్ఞానం ఎంతో ప్రాచుర్యం పొందిందని, అధునాతన సాంకేతికతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అన్నారు. జేఎన్టీయూ కళాశాలలో శనివారం త్రీడి ప్రింటింగ్‌పై ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సాంకేతిక వర్క్‌సాప్‌ను ఆయన ప్రారంభించారు. గరుడ కంపెనీకి చెందిన ఫ్యాకల్టీ 150 మంది విద్యార్థులకు త్రీడి ప్రింటింగ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. గరుడ త్రీడీ వ్యవస్థాపకుడు సెల్వకుమార్, ఫ్యాకల్టీ సలహాదారు పి.స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ ఎస్.అఖిల్‌తేజ, ఎం.మౌనిక, బి.ఉదయతేజ పాల్గొన్నారు.

నేరాల నిర్మూలనకే నిర్బంధ తనిఖీలు



మాట్లాడుతున్న సీఐ ప్రమోద్‌రావు

గోదావరిఖని: నేర నిర్మూలన కోసమే నిర్బంధ తనిఖీలు చేపడుతున్నట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు తెలిపారు. పటణంలోని బాపూజీనగర్‌లో శనివారం ఆకస్మికంగా తనఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు సరిగా లేని 60 మోటార్ సైకిళ్లు, 7ఆటోలు, 6ట్రాలీలను సీజ్ చేసి జరిమానా విధించారు. ప్రజల రక్షణ, భద్రతా భావం కలుగుతుందని, ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అందుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రజలు, మహిళలు ఆపద సమయంలో స్థానిక పోలీసులకు, డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 లేదా డయల్100కి కాల్‌చేసి ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో గల షీటీం 6303923700 నెంబర్‌కు ఫోన్ చేస్తే తక్షణ పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐలు ప్రసాద్‌రావు, ఎస్సైలు స్వామి, సుగుణాకర్, సౌజన్య, శరణ్య పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ల సమావేశం



సమావేశంలో మాజీ కార్పొరేటర్లు

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్లు, మహిళా మాజీ కార్పొరేటర్ల పతులు తమ రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై శనివారం అంతర్గత సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలోని మాజీ కౌన్సిలర్ కత్తెరమల్ల రమేశ్ గృహంలో ముందుగా సమావేశమయ్యేందుకు సిద్ధం కాగా తిరిగి మరొక ప్రదేశంలో సమావేశమయ్యారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న నాయకులు నేరుగా ప్రచార రంగంలోకి వచ్చేందుకు మార్గాలను అన్వేషించుకుంటున్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వద్దకు వెళ్లి పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నట్లు సమాచారం. మాజీ డిప్యూటీ మేయర్ సత్యప్రసాద్‌తో పాటు మాజీ కార్పొరేటర్లు, మాజీ మహిళా కార్పొరేటర్ల పతులు మొత్తంగా 18 డివిజన్లకు చెందిన ముఖ్య నాయకులు పార్టీలో చేరేందుకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

'బీసీ అభ్యర్థిగా పెద్దపల్లి అసెంబ్లీ బరిలో ఉంటా'

కాల్వశ్రీరాంపూర్: పెద్దపల్లి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ నుంచి బీసీ అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నట్లు మత్స్యపారిశ్రామిక సంఘం రాష్ట్ర మాజీ చైర్మన్ చేతి ధర్మయ్య తెలిపారు. కాల్వశ్రీరాంపూర్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యే టికెట్ కోసం పార్టీకి దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

పార్టీ ఆదేశాల మేరకు..

కాంగ్రెస్ ఆదేశాల మేరకు తాను పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తూనే రాజకీయ కోణంలో అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

క్విక్ రెస్పాన్స్, అభయ యాప్‌లపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ

గోదావరిఖనిటౌన్: ప్రయాణికుల భద్రత దృష్ట్యా క్యూ ఆర్ కోడ్, అభయ యాప్‌లపై స్థానిక కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఇన్‌స్పెక్టర్ టి.ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. స్థానిక కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆటో, టాక్సీలలో ప్రయాణించే వరి భద్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రతీ ఆటో, ట్యాక్సీలో డ్రైవర్ వెనుక సీటుకు ఈ క్యూఆర్ కోడ్ ఉంటుందన్నారు. ఈ కోడ్‌కు డ్రైవర్ పూర్తి వివరాలు పొందపరచబడి ఉంటాయన్నారు. దీంతో ప్రయాణికులు క్యూఆర్ కోడ్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ ఫోన్‌లో స్కాన్ చేయడం ద్వారా అందులో అత్యవసర కాల్, మెసేజ్ పంపడం, కంప్‌లైంట్ అంశాలుంటాయన్నారు. ప్రయాణికుల ఆపద సమయంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం వెళ్తుందని, వెంటనే పోలీసులు అప్రమత్తమై ఆపదలో ఉన్నవారిని రక్షిస్తారని వివరించారు.

యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

సుల్తానాబాద్: 18ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పలు బీఎల్ఓ సెంటర్లను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల ఆదేశం ప్రకారం 26, 27 తేదీలతో పాటు సెప్టెంబర్ 5, 6, 7 తేదీల్లో బీఎల్ఓ కేంద్రాల్లో ఓటర్ల నమోదు కార్యక్రమానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ఓటర్ల నమోదుకు అనూహ్య స్పందన లభించిందని, శ్రీవాణి డిగ్రీ కళాశాల విద్యార్థులు పలువురు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఎలిగేడు: మండలంలో 18ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జె.స్వర్ణ కోరారు. మండలంలోని 12గ్రామాల్లోని 22పోలింగ్ కేంద్రాల్లో బీఎల్వోల ద్వారా శనివారం ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహించారు. ఆర్ఐలు శైలజ, రజిత, బీఎల్వోలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం తహసీల్దార్ రాంచందర్‌రావు పరిశీలించారు. మండలంలో 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 18ఏళ్ల ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. సర్పంచ్ పల్లె ప్రతిమ, ఆర్ఐ రాజబాబు, జూనియర్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, సెక్రటరీ రమ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాధురి ఉన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు అవగాహన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామ శివారులో ఉన్న కేజీబీవీ విద్యాలయంలో శనివారం సైబర్ నేరాలపై అంతర్గాం పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై బోగె సంతోష్‌కుమార్, ప్రిన్సిపాల్ కల్పన ఉన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్నారు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి సీఎం కేసీఆర్ పబ్బం గడుపుకొంటున్నారని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఆరోపించారు. రాగినేడు, పెద్దకల్వల గ్రామాల నుంచి పలువురు శనివారం కాంగ్రెస్‌లో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో సునీల్, రవి, కొమురయ్య,పోచాలు, మధునయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లయ్య, మల్లేశ్, సందీప్, మహేశ్, సంతోష్, అనిల్, రమేశ్, సురేశ్ తదితరులున్నారు.

ముబారక్‌నగర్‌లో వైద్య సిబ్బంది సందర్శన

రామగుండం: అబాది రామగుండంలోని యూపీహెచ్‌సీ పరిధిలోని ముబారక్‌నగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు డెంగీ బారిన పడినట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. శనివారం యూపీహెచ్‌సీ డాక్టర్ మాధురి సిబ్బందితో డెంగీ బారిన పడిన వారి గృహాలకు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. అనంతరం డ్రైనేజీలపై స్ప్రే చేయించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ బి.అంజయ్య, వడ్డెపల్లి సమ్మయ్య ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధికి చేయూత

ఓదెల: హైదరాబాద్‌కు చెందిన వైటెక్ సంస్థ మండలంలోని ఏడు పాఠశాలలకు జలశుద్ధయంత్రాలు, కంప్యూటర్స్, టెలివిజన్, ఆట వస్తువులు అందజేసినట్లు హెచ్‌ఎం లక్ష్మణస్వామి శనివారం తెలిపారు. మండలంలోని కనగర్తి, కొలనూర్, మడక, నాంసానిపల్లె, శానగొండ పాఠశాలలకు వైటెక్ సంస్థ ఆయా రకాల వస్తువులు అందజేసింది. కొలనూర్ పాఠశాలలో వైటెక్ సంస్థ ప్రతినిధులను స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానించారు.